ఈనాటి

PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 161 | బుధవారం 11 మార్చి 2026 | పేజీలు -6 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



Ph:8368102842

నాశా క్లినిక్

డా.భానుప్రకాష్ MBBS

సంప్రదించు వేళలు: ఉ.7.30 నుంచి 8.30 వరకు

సా.4 గం.నుంచి రాత్రి.8.30 వరకు

డా.నిహారిక BHMS

సంప్రదించు వేళలు:

ఉ.9 గం. నుంచి సా.5 గం. వరకు

Ph:9704461510

మా మెడికల్స్

ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు


## కన్నుల పండువలా ఖాద్రీశుడి

# బ్రహ్మ రథోత్సవం



- వేకువజామున నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు...
- అద్భుత అలంకరణలో స్వామివారి ఉత్సవమూర్తులు...
- లక్షలాదిమంది భక్తాదులతో కిక్కిరిసిన మాడ వీధులు..
- గోవింద నామస్మరణతో మార్మోగిన తిరువీధులు...
- భక్తులకు అన్నదానం, వైద్య శిబిరాలు..
- పటిష్ట భద్రత మధ్య విజయవంతంగా ముగిసిన తేరు..

**కదిరి (తెలుగోడు), మార్చి 10 :**

శ్రీ సత్యసాయి జిల్లాలోని కదిరి పట్టణంలో వెలసిన శ్రీ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం బ్రహ్మరథోత్సవం (తేరు) కార్యక్రమం కన్నుల పండువలా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున నుంచే ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శ్రీదేవి, భూదేవి సమేతంగా శోభాయమానంగా అలంకరించి ఆలయ ఉత్సవ మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచే తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, తమిళనాడు ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు తిరువీధుల్లోకి చేరుకున్నారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను అద్భుతంగా అలంకరించి భారీ బ్రహ్మరథంపై ప్రతిష్ఠించారు. పుష్పాలతో, రంగురంగుల తోరణాలతో అలంకరించబడి అత్యంత సుందరంగా ముస్తాబు చేసిన స్వామి వారి రథాన్ని లాగేందుకు భక్తాదులు భక్తి శ్రద్ధలతో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి గోవిందా..గోవింద అంటూ ముందుకు కదిలారు.. భక్తాదుల గోవింద నామ 2లో

## తెలుగు వైభవానికి ప్రతీకగా

# అమరావతి

- క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు..
- వివిధ సంస్థలకు భూ కేటాయింపులు..
- సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశంలో చంద్రబాబు..



**అమరావతి (తెలుగోడు),మార్చి 10 :**

తెలుగు వైభవం చాటేలా అమరావతి అభివృద్ధి జరగాలని సీఎం చంద్రబాబు అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్నారు. క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశం జరిగింది. భూ కేటాయింపులు సహా వివిధ ప్రతిపాదనలకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపాలన్నారు. మరోవైపు సీబీఎస్‌ఈ కార్యాలయ నిర్మాణానికి (మిగతా 2లో)

## జనసేన ఆవిర్భావ

# వేడుకలు రద్దు

- జిల్లా, నగరం, మండల, పంచాయితీల్లోనే నిర్వహణ
- మార్పులను ప్రకటించిన జనసేనాని పవన్ కళ్యాణ్



**అమరావతి (తెలుగోడు), మార్చి 10 :**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మార్పులు చేపట్టినట్లు పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగప తలపెట్టిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎండల తీవ్రత కారణంగా పిఠాపురం ఆవిర్భావ సభను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈసారి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉమ్మడి జిల్లా, నగరం, మండల కేంద్రం, పంచాయతీల్లో ఘనంగా నిర్వహించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మార్చి 14 జనసైనికులకు, వీర మహిళలకు, పార్టీ నాయకులకు పండగ లాంటి రోజని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అన్నారు. పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, ఉద్యమ సభ్యత్వం పొందినవారి సమక్షంలో ఎగురవేయాలని సూచించారు. పార్టీ సైద్ధాంతిక బలం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఏ విధంగా ముందుకు వెళ్తుందో పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించాలన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని జనసేన అధినేత పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, పర్యావరణ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ సూచించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో (మిగతా 2లో)

## 13న పిఎం కిసాన్

# నిధులు విడుల

- అసోం వేదికగా పంపిణీ చేయనున్న ప్రధాని మోడీ
- దేశ వ్యాప్తంగా రూ.9.32 కోట్ల మంది రైతులకు పిఎం కిసాన్...



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), మార్చి 10 :**

దేశంలోని కోట్లాది మంది అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. పీఎం కిసాన్‌కు సంబంధించిన 22వ విడత నిధులు.. రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. దేశ వ్యాప్తంగా రూ.9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2000 వేల చొప్పున జమ కానున్నాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ నిధులు మార్చి 13న విడుదల కానున్నాయి. ఈ పథకం కింద 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేల చొప్పున జమ కానున్నాయి. ప్రధాని మోదీ.. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. పీఎం-కిసాన్ పథకాన్ని 2019లో మోదీ సర్కారు ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో వేస్తారు. ఈ దఫా కోసం మొత్తం రూ.19 వేల కోట్ల నిధులను కేటాయించారు. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం-కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు (మిగతా 2లో)

## ఎపిలో అధికమవుతున్న

# ఎండ తీవ్రత

- ముందస్తు చర్యలపై ప్రభుత్వం అప్రమత్తం..
- అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత..



**అమరావతి (తెలుగోడు),మార్చి 10 :**

రాష్ట్రంలో ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. దీంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ముందస్తు చర్యలపై సమీక్షించింది. ఎండల తీవ్రత, వడగాల్పుల పరిస్థితులపై హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మంగళవారం సమీక్ష సమావేశం (మిగతా 2లో)

## టీటీడీని రాజకీయ వేదికగా

# మార్చుకున్న బాబు

- కూటమి ప్రభుత్వం వచ్చాక దిగజారిన తిరుమల ప్రతిష్ట..
- పరకామణి చోరీ కేసులో నిజాలు దాచిపెడుతున్నారని ఆరోపణ..
- పెంచులయ్య వెనుక ఉన్నవారిపై విచారణ జరగలేదని ఆగ్రహం..
- శ్రీవారి నగలతో రుణాలు పొందారన్న అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని డిమాండ్..



**నెల్లూరు (తెలుగోడు), మార్చి 10 :**

తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ వేదికగా మార్చేశారని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమల క్షేత్ర ప్రతిష్ఠ మసకబారిందని ఆయన అన్నారు. తన రాజకీయ ప్రయోజనాల కోసం లేనిపోని ఆరోపణలు చేస్తూ శ్రీవారి భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని మండి పడ్డారు. గతంలో గోశాల వ్యవహారం, లడ్డూ వివాదం, బీఆర్ నాయుడు రాసలీల వంటి అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయని ఆయన గుర్తుచేశారు. పరకామణి చోరీ కేసులో పెంచులయ్య అనే వ్యక్తి 2025లో పట్టుబడ్డాడని తెలిపారు. అతనికి బెయిల్ కూడా మంజూరైందని చెప్పారు. అదే తరహా కేసులో రవికుమార్ అనే నిందితుడు తన ఆస్తులను శ్రీవారికి రాసిచ్చిన విషయాన్ని వెల్లడించారు. ఆ కేసు నమోదు అయి లోకాదాలత్‌కు వెళ్లిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరకామణి చోరీ కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని కాకాణి ఆరోపించారు. పెంచులయ్య ఎంత బంగారం చోరీ చేశాడన్న అసలు నిజాలు ఇప్పటికీ బయటకు రాలేదని అన్నారు. 2024 చివర్లో పెంచులయ్య చోరీ చేసినప్పటికీ విషయం బయటకు పొక్కకుండా చూసినట్లు అనుమానాలు ఉన్నాయని చెప్పారు. పెంచులయ్య వెనుక ఎవరు ఉన్నారన్నది ఇప్పటికీ బయటపడలేదని, తిరుమలలో భద్రతా వ్యవస్థ పనిచేస్తుందా అనే అనుమానాలు కలుగుతున్నాయని వ్యాఖ్యానించారు. పరకామణిలో చోరీ చేసిన నగలను కార్పొరేట్ దుకాణాల్లో మార్పిడి చేసినట్లు సమాచారం ఉందని తెలిపారు. మరింత ఆశ్చర్యకరంగా శ్రీవారి నగలను ఉపయోగించి బ్యాంకుల్లో రుణాలు కూడా పొందినట్లు (మిగతా 2లో)

# త్వరలో కేబినెట్ ప్రక్షాళన

- స్థానిక సంస్థల ఎన్నికల ముందు మంత్రివర్గంలో భారీ మార్పుల సూచనలు
- మెజారిటీ మంత్రులకు ఉద్వాసన తప్పదని సర్వే నిపుణుడు ప్రవీణ్ పుల్లట వ్యాఖ్య
- కొత్త మంత్రివర్గంలోకి అవకాశం ఉన్న ఐదుగురు ఎమ్మెల్యేల పేర్లు వెల్లడి
- లోకేశ్ బృందం ఆధారంగా కొత్త కేబినెట్ కూర్పు ఉండే అవకాశమని అంచనా
- పల్లా శ్రీనివాసరావుకు రెవెన్యూ శాఖ బాధ్యతలు వచ్చే అవకాశమని సమాచారం
- పల్లా స్థానంలో కొల్లు రవీంద్ర లేదా అనగాని సత్యప్రసాద్‌కు పార్టీ అధ్యక్ష బాధ్యతలు?



**అమరావతి (తెలుగోడు), మార్చి 10 :**

ఏపీలో రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మిశ్రమ స్పందన కనిపిస్తున్న తరుణంలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై చర్చలు వేగం పుంజుకున్నాయి. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వంతో సన్నిహితంగా మెలిగే సర్వే నిపుణుడు ప్రవీణ్ పుల్లట చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర కేబినెట్‌లో భారీ మార్పులు తప్పవని ఆయన స్పష్టం చేస్తూ ఒక జాబితాను కూడా వెల్లడించారు. రాష్ట్ర మంత్రివర్గంలో పెద్ద ఎత్తున ప్రక్షాళన జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రవీణ్ పుల్లట తెలిపారు. ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో మెజారిటీకి ఉద్వాసన తప్పదనే సంకేతాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడే మంత్రివర్గంలోకి ఖచ్చితంగా అవకాశం ఉన్న ఎమ్మెల్యేలుగా ఐదుగురి పేర్లను ఆయన వెల్లడించారు. ఈ జాబితాలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న పల్లా శ్రీనివాసరావు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, గోపాలపురం ఎమ్మెల్యే (మిగతా 2లో)

# ఇరాన్ యుద్ధంతో ధరల మోత

- గ్యాస్ ధరలు పెరగడంతో పెట్రో ధరలపై ఆందోళన..
- ఇప్పటికిప్పుడు ప్రమాదం లేదని వెల్లడించిన కేంద్రం..



**న్యూఢిల్లీ (తెలుగోడు), మార్చి 10 :**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మనదేశ నిత్యావసరాలపై తీవ్ర ప్రభావం చూపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు ఆటంకం ఏర్పడడంతో, అతి త్వరలోనే వీటి నిల్వలు నిండుకుంటాయని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సంర్భంలో గ్యాస్ ధరలు పెరిగాయి. అలాగే పెట్రో ధరలు పెరుగాయని అంటున్నారు. వీటి (మిగతా 2లో)

# ఇంధన ధరలు దిగి వస్తాయి


- త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగుస్తుంది..
- ఇరాన్‌పై దాడి అమెరికా చేసిన విహార యాత్ర..
- ట్రంప్ సంచలన ప్రకటన..



**వాషింగ్టన్ (తెలుగోడు), మార్చి 10 :**

ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని,వెనక్కి తగ్గేది లేదన్న ట్రంప్ కొంత మెత్త బడ్డారు. వెనక్కి తగ్గుతున్నట్లుగా కనిపిస్తున్నారు. ఇరాన్ కూడా గట్టి హెచ్చరికలు చేయడంతోనో ఏమో యుద్ధానికి త్వరలోనే ముగింపు దొరుకుతుందని అన్నారు. ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని, చమురు ధరలు కిందకు దిగి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి చేరువలో ఉన్నామని, ఇరాన్‌పై దాడిని, మధ్యప్రాచ్యంలోని చెడును వదిలించడానికి అమెరికా చేసిన విహారయాత్రగా ట్రంప్ (మిగతా 2లో)

# బ్రహ్మ రథోత్సవం



(మొదటి పేజీ (తరువాయి)

స్మరణతో తిరువీధులు పులకించాయి. రథంపై స్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతంగా భక్తులకు దర్శనమిచ్చారు. లక్షలాది మంది తిలకిస్తుండగా భక్తి భావంతో భక్తులు రథాన్ని లాగుతూ "లక్ష్మీనరసింహా స్వామికి జై", "గోవిందా గోవిందా" అంటూ నినాదాలు చేశారు. రథం ఆలయం చుట్టూ ఉన్న ప్రధాన వీధుల మీదుగా మెల్లగా సాగింది. రథయాత్రను వీక్షించేందుకు ఇళ్లపై, దుకాణాలపై నిలబడి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. రథం సాగుతున్న మార్గంలో భక్తులు హారతులు ఇచ్చి స్వామివారికి నమస్కరించారు. మహిళలు కుంకుమ, పసుపులతో స్వామివారిని ఆహ్వానించారు. పలుచోట్ల భక్తులు పానకం, బెల్లం నీళ్లు, తాగునీరు అందిస్తూ సేవలు అందించారు. అలాగే వివిధ దాతల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి వేలాది మంది భక్తులకు భోజన సదుపాయం కల్పించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వైద్య శిబిరాలు, తాగునీరు, తాత్కాలిక శౌచాలయాలు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం సమయానికి రథం ఆలయ ప్రాంగణానికి చేరుకుంది. అర్చకులు స్వామివారికి ప్రత్యేక హారతులు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను తిరిగి ఆలయంలోకి తీసుకువచ్చి కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా ముగించారు. వేలాది మంది భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ బ్రహ్మరథోత్సవంతో కదిరి పట్టణం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.

**అపశృతి**... రథం ముందుకు సాగుతున్న సమయంలో కొంతమంది రథ చక్రాల వద్ద కింద పడి 6మందికి గాయాలయ్యాయి. వారందరికీ మెరుగైన చికిత్సలు అందజేశారు. ఏ ఒక్కరికీ ప్రాణాపాయం లేకపోవడంతో శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారి కృపతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని ఊపిరి పీల్చుకున్నారు.

# ఏపీలో అధికమవుతున్న ఎండ తీవ్రత



(మొదటి పేజీ (తరువాయి)

నిర్వహించారు. ఏపీఎస్‌డీఎంఏ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్లు, లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'హీట్ వేవ్ యాక్షన్ ఎ÷-లాన్-2026'ను హోంమంత్రి ఆవిష్కరించారు. అధికారులందరూ ఈ ఎ÷-లాన్‌ను అనుసరించి ముందుకు సాగాలని ఆదేశించారు. సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశం ఉందని మంత్రి అనిత హెచ్చరించారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా పనిచేయాలని.. వడదెబ్బ కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని హోంమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పశువుల రక్షణకు సంబంధించి సూచనలు జారీ చేయాలని సూచించారు. వడదెబ్బ బారిన పడిన వారి చికిత్స కోసం బెడ్లు, మందులు, అంబులెన్సులు సిద్ధం చేయాలని వైద్యశాఖను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు.. ఎండ తీవ్రత జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రాంతాల్లో పనిచేసే కార్మికులపై ప్రత్యేక దృష్టి సారించాలని హోంమంత్రి తెలిపారు. నిరంతరాయంగా తాగునీటి సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను హోంమంత్రి ఆదేశించారు. తాత్కాలిక చలువ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మార్కెట్లు, బస్టాండ్లు, కూడళ్ల వంటి జనసమూహ ప్రాంతాల్లో తప్పనిసరిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్జీవోలు, కమ్యూనిటీ గ్రూపుల ద్వారా మంచినీరు, మజ్జిగ వంటి పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సూచించారు.

# లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం

## లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం...జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు

## చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్...నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక ఎదురుదాడి

న్యూ ఢిల్లీ (తెలుగోడు), మార్చి 10 :



లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా వినియోగి స్తున్నారని అన్నారు. ఎన్‌డిఎ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో హుందాగా మెలగడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. ఈ క్రమంలో గతంలో ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఘటనను ప్రస్తావించారు. ప్రధాని మోదీ దగ్గరకు వచ్చిన రాహుల్.. ఆలింగనం చేసుకొని వెళ్లి తన సీట్లో కూర్చున్నారు. అనంతరం తోటి ఎంపీలను చూసుకుంటూ కళ్లు ఎగరవేశారు. అటువంటి నేతను ఎప్పుడూ చూడలేదు' అని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతంలో నెహ్రూ చెప్పిన నాటి స్పీకర్ జీవీ మావలాంకర్‌ను సమర్థిస్తూ మాటలను గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దీనిపై దీటుగా స్పందించిన ప్రియాంకా గాంధీ.. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రిజిజు విమర్శలను ఎంపీ ప్రియాంకా గాంధీ తిప్పికొట్టారు. విపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పే విషయాలను అధికార పక్షం జీర్ణించుకోలేక పోతోందన్నారు. గడిచిన 12 ఏళ్లలో ప్రభుత్వానికి దీటుగా నిలిచిన వ్యక్తి రాహుల్ ఒక్కరేనని అన్నారు. నెహ్రూను ఎప్పుడూ విమర్శించే వాళ్లు అకస్మాత్తుగా ఆయన్ను ప్రశంసించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందుకే తనకు నవ్వు వస్తోందన్నారు. నిరంతరం నెహ్రూను ఆడిపోసుకుంటున్న వారు ఆయన గురించి మాట్లాడంతో నవ్వు ఆపుకోలేక పోయానని అన్నారు. అయితే, ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సభలో లేని సమయంలో ఈ చర్చ జరిగింది. ఆ సమయంలో స్పీకర్ స్థానంలో టిడిపికి చెందిన తెన్నేటి కృష్ణప్రసాద్ ఉన్నారు.

# రంజాన్ మాసం సోదరభావం

# సహనం, సేవా తత్వానికి ప్రతీక

## ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి..

నల్లమాడ, (తెలుగోడు), మార్చి 10 :



శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడలో ముస్లిం మైనార్టీ సోదరుడు పి. సలాం ఖాన్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందుని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరై ఇఫ్తార్ విందును ఆరగించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం సోదరభావం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిని పఠాన్ సోదరులు అబ్దుల్ రఫీ ఖాన్, సలాం ఖాన్ తదితరులు దుస్సాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ మంత్రి విందుకు హాజరైన ముస్లిం సోదరులకు స్వయంగా అన్నం వడ్డించి అందరినీ పలకరిస్తూ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైనదని తెలిపారు. ఈ నెలలో ఉపవాసం పాటించడం ద్వారా మనస్సు పవిత్రమవుతుందని, మనుషులలో సహనం, నియంత్రణ, దయా భావం పెంపొందుతాయని పేర్కొన్నారు. రంజాన్ మనకు సేవా భావం, దానధర్మాలు, పేదలకు సహాయం చేయాలనే స్ఫూర్తిని కలిగించే పవిత్రమైన





మాసమని ఆయన తెలిపారు. ఈ సమాజంలో అన్ని విధాల ఉన్నవారు పేదలను ఆదుకోవాలని, అందరూ పరస్పరం ప్రేమాభిమానాలతో జీవించాలని ఈ పండుగ మనకు సందేశం ఇస్తుందని తెలిపారు. అలాగే మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించడం భారతదేశ మహత్తర సంప్రదాయమని, ఇలాంటి ఇఫ్తార్ విందులు సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. పరస్పర గౌరవం, సహనం, మానవత్వం ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గడ్డం రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బాస్ ఖాన్, చాంద్‌బాషా ఖాన్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు లక్ష్మన్న, బాబావలి ఖాన్, రవూఫ్‌ఖాన్, షరీఫ్, గెన్రెడ్డి, మంజునాథ్ రెడ్డి, పులగంపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, అశ్వక్ ఖాన్ తదితర మండల వ్యాప్త తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల కొరత

## హోటల్ పరిశ్రమకు గ్యాస్ కొరత..

## ఇప్పటికే మూతపడ్డ 20శాతం హోటళ్లు.

న్యూ ఢిల్లీ , (తెలుగోడు), మార్చి 10 :

పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా ఎల్పీజీ కొరత ఏర్పడింది. గ్యాస్ కంపెనీలు ఎల్పీజీ సిలిండర్ల ధరను భారీగా పెంచేశాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధర పెరిగింది. డొమెస్టిక్ సిలిండర్లపై 60 రూపాయలు.. కమర్షియల్ సిలిండర్లపై 115 రూపాయలు పెరిగింది. అంతేకాదు.. వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు ఎల్పీజీ సరఫరా నిలిచిపోయింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోవటంతో బెంగళూరు, చెన్నై, ముంబైలలోని హోటళ్లు, రెస్టారెంట్లపై తీవ్ర ప్రభావం పడింది. ఈ నగరాల్లోని దాదాపు 20 శాతం హోటళ్లు మూతపడ్డాయి.

వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా ముంబయి లో 20శాతం హోటళ్లు, రెస్టారంట్లు మూతపడ్డాయని హెటల్ హోటల్ అండ్ రెస్టారంట్ అసోసియేషన్ మంగళవారం వెల్లడించింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రెండు రోజుల్లో నగరంలోని సగం హోటళ్లు మూతపడతాయని పేర్కొన్న సంగతి తెలిసిందే. 'ది బెంగళూరు హోటల్స్ అసోసియేషన్' ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. 'గ్యాస్ సరఫరా నిలిచిపోవటంతో.. హోటల్స్ మూతపడనున్నాయి. భోజనం కోసం హోటల్స్‌పై ఆధారపడిన సాధారణ ప్రజలు, విద్యార్థులు, మెడికల్ ప్రొఫెషనల్స్ ఇబ్బందులు పడకతప్పదు. గ్యాస్ సరఫరా సాధారణ స్థితికి వచ్చే వరకు మా హోటల్ ఇండస్ట్రీ ఇబ్బందులు పడక తప్పదు. ఈ విషయంలో కేంద్రం త్వరగా సరైన చర్యలు తీసుకోవాలి' అని పేర్కొంది. చెన్నై హోటల్స్ అసోసియేషన్ కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో .. 'పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసే డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ సిలిండర్ల సప్లైని పూర్తిగా ఆపేశారు. స్టాక్ లేదని అంటున్నారు. దీని ఫలితంగా చాలా హోటళ్లు బలవంతంగా మూసేయాల్సి వస్తోంది' అని పేర్కొంది. 'ది నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా'.. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాపై స్పందించింది. ఈ మేరకు సోమవారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'రెస్టారెంట్ ఇండస్ట్రీకి కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాపై ఎటువంటి నిషేధం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. సప్లయర్లు గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయలేమని చేతులు ఎత్తేస్తున్నారు. ఇది రెస్టారెంట్ ఇండస్ట్రీపై, ఆహార సరఫరాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది' అని రాసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో కలుగజేసుకోవాలని కోరింది. ఒక్కో వాణిజ్య సిలిండర్‌ను రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. బ్లాక్ విక్రయాలను అరికట్టేందుకు సిలిండర్ల బుకింగ్ వ్యవధిని ప్రస్తుతమున్న 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. అలాగే చమురు సంస్థలపై నిత్యావసర సరకుల చట్టాన్ని ప్రయోగించింది.

# జనసేన ఆవిర్భావ వేడుకలు రద్దు

(మొదటి పేజీ (తరువాయి)

రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని మార్చినట్లు జనసేన అధినేత తెలిపారు. ఈ దఫా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయిలో పిఠాపురంలో నిర్వహించాలని తొలుత నిర్ణయించామని.. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయనే రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని.. అందుకు అనుగుణంగా వేడుకల నిర్వహణ స్వరూపాన్ని మార్చామని వివరించారు. ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా కాకుండా జిల్లా, సిటీ, మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగించేలా ఎక్కడికక్కడ స్థానికంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

# ఇరాన్ యుద్ధంతో ధరల మోత

(మొదటి పేజీ (తరువాయి)

ప్రభావంతో నిత్యాసవరాలు కూడా పెరగక తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ముఖ్యంగా పెట్రోల్ ధరలు పెరుగుతాయనే వార్తలను ఖండించింది. కొంతపాలం పాటు నష్టాలను చమురు కంపెనీలు భరిస్తాయని వెల్లడించింది. రాబోయే 6 నుంచి 8 వారాల వరకు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోల్ నిల్వలు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. అలాగే ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు కూడా ప్రస్తుతానికి సరిపోతాయని పేర్కొంది. అయితే గ్యాస్ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 25 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు ఈ వ్యవధి 21 రోజులు ఉండేది. మనదేశంలో సగటున ఒక కుటుంబం ఏడాదికి 7 నుంచి 8 సిలిండర్లను మాత్రమే వినియోగిస్తున్నట్లు కేంద్రం పేర్కొంది. లాగే రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది (ఈ।సబిత్తి÷తిళి।స ÷ఔసతిఇ।బ ఎనిటతిజీ). అయితే ప్రస్తుత భౌగోళిక ఉద్రిక్తతలు, గ్యాస్ సరఫరాలో కోత యూరియా ఉత్పత్తులపై ప్రభావం చూపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం 177.31 లక్షల టన్నుల ఎరువులు నిల్వలున్నట్టు తెలిపింది. వాటిల్లో 59.30 లక్షల టన్నుల యూరియా, 25.13 లక్షల టన్నుల డీఏపీ, 55.87 లక్షల టన్నుల ఎన్‌పీకేఎస్ నిల్వలున్నాయని పేర్కొంది.

# ఇంధన ధరలు దిగివస్తాయి

(మొదటి పేజీ (తరువాయి)

అభివర్ణించారు. ఆ విహారయాత్ర స్వల్పకాలికంగానే ఉంటుందని తెలిపారు. మియామి గోల్ఫ్ క్లబ్‌లో రిపబ్లికన్ చట్ట సభ్యులతో జరిగిన సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. 'ఇరాన్ యుద్ధం ఈ వారంలోనే ముగుస్తుందా' అనే ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. 'లేదు. కానీ త్వరలోనే ముగుస్తుంది' అని జవాబిచ్చారు. 'మా సైనిక లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా పెద్ద అడుగులు వేస్తున్నాం. ఇరాన్‌లోని బలగాలను పూర్తిగా తుడిచిపెట్టేశాం. అంతర్జాతీయ చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. అలా చేస్తే ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు. మెరికా, ఇజ్రాయెల్‌పై దాడిని పొడిగించేందుకు ఇరాన్‌కు తగినంత సామర్థ్యం లేదు కాబట్టి, యుద్ధం త్వరలోనే ముగిసిపోతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడంతో ఆయన వారసుడిగా మొజ్తాబా ఖమేనీ ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను ఎంపిక చేయడం పట్ల తాను చాలా నిరాశ చెందానని, అయితే కొత్త సుప్రీం లీడర్‌పై దాడి చేసే ఉద్దేశం తనకు లేదని ట్రంప్ తెలిపారు.

# తెలుగు వైభవానికి ప్రతీకగా అమరావతి

(మొదటి పేజీ (తరువాయి)

80 సెంట్ల భూమి కేటాయింపునకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాలు, పంచాయతీరాజ్ విభాగంలోని ఏపీఎస్ఐఆర్‌డీకి 5 ఎకరాల భూ కేటాయింపునకు అనుమతిచ్చింది. సచివాలయం, హెచ్‌వోడీ టవర్ల పనులకు రూ.2,316 కోట్లకు పాలనా అనుమతులిచ్చింది. రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, జీవోఎంల నిర్ణయాలు, సచివాలయం, హెచ్‌ఓడీ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఈపీసీ పద్ధతిలో తెలుగు కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయడంపై సమీక్ష జరిగింది. అలాగే రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంపై కూడా వివరంగా చర్చించారు. వివిధ సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ, ఏపీడీసీఎల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# 13న పిఎం కిసాన్ నిధులు విడుదల

(మొదటి పేజీ (తరువాయి)

వెల్లడించారు. గత ఏడాది నవంబర్ 19వ తేదీన 21వ విడత పీఎం-కిసాన్ నిధులు విడుదల చేశారు. ఈ పథకం ద్వారా దేశంలో పదకొండు కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరనుంది. ఇప్పటి వరకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్లకు పైగా అన్నదాతలకు ఈ నిధులు అందించబడ్డాయి. కాగా, ఏపీ ప్రభుత్వం ఇదే సమయంలో పీఎం-కిసాన్‌తో కలిపి అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తున్న విషయం తెలిసిందే.

# టిటిడిని రాజకీయ వేదికగా మార్చుకున్న బాబు

(మొదటి పేజీ (తరువాయి)

ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. ఇంతటి కీలకమైన చోరీ ఘటన వెనుక ఉన్న వారిని ఇప్పటివరకు సరిగా విచారించలేదని కాకాణి గోవర్ధనరెడ్డి విమర్శించారు. తిరుమల వంటి పవిత్ర క్షేత్రంలో జరిగిన ఘటనలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# త్వరలో కేబినెట్ ప్రక్షాళన

(మొదటి పేజీ (తరువాయి)

మద్దిపాటి వెంకటరాజు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్లు ఉన్నాయి. అలాగే జనసేన నుంచి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు కూడా కొత్త మంత్రివర్గంలో స్థానం దక్కే అవకాశముందని ఆయన తెలిపారు. కొంచెం అటు ఇటుగా లోకేశ్ బృందం ఆధారంగానే కొత్త మంత్రివర్గ కూర్పు ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయని ప్రవీణ్ పుల్లట వెల్లడించారు. ఉగాది నాటికి కాకపోయినా త్వరలోనే భారీ మార్పులతో కొత్త మంత్రివర్గాన్ని ప్రకటించే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ప్రస్తుత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు రెవెన్యూ శాఖ బాధ్యతలు అప్పగించే అవకాశముందని కూడా ఆయన తెలిపారు. అలాగే పల్లా శ్రీనివాసరావు మంత్రివర్గంలోకి వెళితే ఆయన స్థానంలో పార్టీ అధ్యక్షుడిగా ప్రస్తుత మంత్రుల్లో కొల్లు రవీంద్ర లేదా అనగాని సత్యప్రసాద్‌ను నియమించే అవకాశాలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. అయితే కొత్తగా మంత్రివర్గంలోకి వచ్చే వారు ప్రస్తుతం ఉన్న ఏ మంత్రుల స్థానంలో బాధ్యతలు చేపడతారన్న విషయాన్ని మాత్రం ప్రవీణ్ పుల్లట వెల్లడించలేదు.

ఈ వ్యాఖ్యలు వెలువడిన నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో మంత్రివర్గ విస్తరణపై చర్చలు మరింత వేడెక్కాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ మంత్రివర్గ మార్పులు ఎంత మేరకు ప్రభావం చూపుతాయన్న అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.




సదస్సులో మాట్లాడుతున్న వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.వి.రమణ

## ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరించాలని లక్ష పోస్టుకార్డుల ఉద్యమం

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.వి.రమణ..

**అనంతపురం రూరల్ (తెలుగోడు), మార్చి 10 :**
ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరించాలని కోరుతూ లక్ష పోస్టుకార్డుల ఉద్యమం చేపడుతున్నట్లు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.వి.రమణ అన్నారు. కుందుర్పి మండల కేంద్రంలో కళ్యాణదుర్గం వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.వి.రమణ మాట్లాడుతూ ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరణ విషయంలో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోగా, ప్రజా ఉద్యమాన్ని అణచివేసే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోందన్నారు. కేంద్రంలోఉన్న ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొొచ్చి క్షణాలలో పూర్తి చేయాల్సిన కార్యక్రమాన్ని నెలల తరబడి నానబెట్టడమే వీరి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం చెబుతున్నట్లు ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరణ జరిగేదే నిజమైతే, ఆర్డిటి ఆధ్వర్యంలో నడుస్తూ ప్రస్తుతం సంక్షోభంలో పడిన విద్య, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 200 కోట్లు అడ్వాన్స్ కింద ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు. సమస్య ఇలాగే కొనసాగితే రేపు జరగబోవు స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రజలు ఓటమి ప్రభుత్వానికి కీలు ఎరిగి వాత పెట్టాలని పిలుపునిచ్చారు. ఏ ప్రాంతమైనా సమగ్రాభివృద్ధి చెందాలంటే అబద్ధాలతో సాధ్యం కాదన్నారు. ఆ ప్రాంతంలో లభ్యమయ్యే అన్ని వనరులను సమానంగా వినియోగించుకొని రాష్ట్ర ఆదాయాన్ని అన్ని ప్రాంతాలకు సమానంగా పంచడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. అలా కాకుండా కూటమి ప్రభుత్వం అబద్ధాలతో కడుపు నింపే సిద్ధాంతాలకు తెరలేపిందన్నారు. అందుకే దేశంలో, రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలు కష్టాల పాలవుతున్నారని ఇక ఈ నిర్బంధ కాండను ప్రజలు ఎన్నాళ్లో భరించరని, తిరుగుబాటు తప్పదన్నారు. ఆర్డిటి ఉద్యమాన్ని మరింత ఉధృతంగా ముందుకు తీసుకుపోవడానికి ప్రజలతో పాటు,ఆర్డీటీ సంస్థ యజమాన్యం కూడా ఉద్యమంలోకి రావాలని పిలుపు నిచ్చారు.



శ్రీనివాస్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న జనసేన నేత సునీల్ కుమార్

## పక్షవాతంతో బాధపడుతున్న జనసేన కార్యకర్తకు ఆర్థిక సాయం

**యాడికి (తెలుగోడు), మార్చి 10 :**
యాడికి మండల కేంద్రంలోని వెంగమనాయుడు కాలనీలో నివాసముంటున్న పబ్బా శ్రీనివాసులు గత నెలలో పక్షవాతం బారిన పడి ఇంటికే పరిమితమయ్యాడు. కాలనీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జనసేన కన్వీనర్ సునీల్ కుమార్ మంగళవారం ఆయన ఇంటికెళ్లి పరామర్శించారు ప్రస్తుతం ఆరోగ్యస్థితిని తెలుసుకొని వ్యాధి నుండి బయట పడటానికి తగు సూచనలు చేశారు. రూ. 5000 ఆర్థికసాయం అందించారు తదుపరి అవసరం ఉంటే పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఏఎంసీ డైరెక్టర్ అబ్దుల్ రహీమాన్, మండల ఉపాధ్యక్షులు జకీర్ హుస్సేన్, కార్యదర్శులు పప్పువెంకటేష్, మధు ఆచారి, నాగభూషణం, గుండ్లశివ, సోమరాజేష్ , జానిబాషా ఇతర జనసైనికులు పాల్గొన్నారు.




ప్రజావేదికలో మాట్లాడుతున్న అడిషనల్ పీడీ సుధాకర్ రెడ్డి.


## జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్ళండి

ప్రజావేదికలో అడిషనల్ పీడీ సుధాకర్ రెడ్డి ..

**పామిడి (తెలుగోడు), మార్చి 10 :**
వలసలను నివారించటం కోసం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ప్రారంభమైందని అందువల్ల అధికారులు ఉపాధి సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం ఎంతైనావుందని అడిషనల్ పీడీ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. పిలుపునిచ్చారు. 2024-25 సంవత్సర కాలంలో మండలంలో జరిగిన ఉపాధిహామీ పథకం పనులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సామాజిక తనిఖీ బృందాలు ఇచ్చిన నివేదిక ఆధారంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిడిఓ తేజోష్ణ అధ్యక్షతన 19వ సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. గ్రామీణప్రాంతాల్లో వలసలను నివారించి కూలీలకు ఎక్కడికక్కడ పనులను కల్పించటమే పథకం ముఖ్యఉద్దేశ్యం అన్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలను చేపట్టిన సామాజిక తనిఖీ బృందాలు తమ నివేదికను వివరిస్తుండగా అడిషనల్ పిడి సుధాకర్ రెడ్డి ఆందుకనుగుణంగా టిఏ, ఎఫ్ఏలను విచారించారు. రూ.13.5 కోట్ల నిధులతో పంచాయతీరాజ్ వెటర్నరీ హార్టీకల్చరల్ ఆర్ డబ్ల్యూఎస్ శాఖల్లో 100 పనులు చేపట్టడం జరిగిందని అందులో రికవరీ రూ.2,23,528లు సవరణ రూ.2,74,749లు ఫెనాల్టీ రూ.51, 500లు అని వెల్లడించారు. ఈకార్యక్రమంలో విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు, జిల్లా ఫైనాన్స్ అధికారి రమేష్, ఏపీఓ ఆదినారాయణమ్మ, ఎస్ఆర్పీ వెంకటేష్ నాయక్ డీఆర్పీ లు మల్లేష్, మనోజ్, సుధాకర్, టిఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**అమరాపురం (తెలుగోడు), మార్చి 10 ::**
అమరాపురంలో మక్కా మసీదులో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా మంగళవారం రాత్రి జిల్లా ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కే .శివ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసిన తర్వాత ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మండల సింగల్ విండో అధ్యక్షులు ఎన్. గణేష్, వి .అగ్రహారం క్లస్టర్ కన్వీనర్ నవీన్, సిద్దేశ్ ,మాజీ ఎంపిటిసి చంద్రప్ప, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, వలస పంచాయతీ కన్వీనర్ నాగరాజు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాల కారణంగా అనేక నష్టాలు

### ఎద్దులపల్లి పిహెచ్సీలో హెచ్పీవి వ్యాక్సిన్ పై అవగహన .. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శశిభూషణ్ రెడ్డి ..

**పామిడి (తెలుగోడు), మార్చి 10 :**
బాల్య వివాహాల కారణంగా అనేక నష్టాలు సంభవిస్తాయని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ శశిభూషణ్ రెడ్డి పేర్కొన్నారు.



ఆశా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ శశిభూషణ్ రెడ్డి



ఆశా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ శశిభూషణ్ రెడ్డి

మండల పరిధిలోని ఎద్దులపల్లి పిహెచ్సీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఆశా డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు అనర్థదాయకం అన్నారు. బాలికలకు చిన్న వయసులో వివాహం చేయటం తదనంతరం గర్భం దాల్చటం ద్వారా జరిగే నష్టాల గురించి వివరించారు. హెచ్పీవి వ్యాక్సిన్‌పై అవగహన కల్పించారు. అనంతరం హెచ్పీవి వ్యాక్సిన్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో డీపీహెచ్ఎన్ ప్రమీలాదేవి, డీహెచ్ఎన్ త్రిలోక్‌నాథ్, సూపర్వైజర్లు శ్రీరాంరెడ్డి, సుధాకర్, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాడికి తహసీల్దార్ ప్రతాపరెడ్డికి ప్రజాసేవ రత్న అవార్డు

**యాడికి (తెలుగోడు), మార్చి 10 :**
యాడికి తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసిల్దార్ ప్రతాపరెడ్డికి ప్రజాసేవ రత్న అవార్డును జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవ సంస్థ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ అందించారు. యాడికి తహసిల్దార్ ప్రతాపరెడ్డి మంగళవారం ఉదయం యాడికి తాహసిల్దార్ కార్యాలయం నందు జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో యాడికి తాహసిల్దార్ ప్రతాపరెడ్డి గారిని ప్రజాసేవ రత్న అవార్డుతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర



యాడికి తహసిల్దార్ ప్రతాపరెడ్డిని అభినందిస్తున్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్



ప్రజాసేవ రత్న అవార్డు అందుకున్న యాడికి తహసిల్దార్ ప్రతాపరెడ్డిని అందిస్తున్న జన విజ్ఞాన వేదిక నాయకులు

కార్యదర్శి ఎస్ హరి ప్రసాద్ యాదవ్ పాల్గొని ప్రసంగిస్తూ తాహసిల్దార్ ప్రతాపరెడ్డి వివిధ సమస్యల పరిష్కారం కై కార్యాలయానికి వచ్చే ప్రజలను చిరునవ్వుతో పలకరిస్తూ వారి సమస్యలు శ్రద్ధగా విని చక చక సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని ఆయన యాడికి మండలంలో ప్రజల మన్ననలు పొందారని నిరంతరం నిస్వార్థంగా విశిష్ట సేవలు అందించే అధికారులను సత్కరించుకోవలసిన బాధ్యతపై జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవ సంస్థ లాంటి సంస్థలపై ఎంతైనా ఉందని పేర్కొన్నారు అనంతరం ప్రజాసేవ రత్న అవార్డుతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిష్టప్ప. రెవెన్యూ వీఆర్వోలు తోపాటు తిరుమలేశు మురళి సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్‌పివి వ్యాక్సిన్‌పై అవగాహన

**యాడికి (తెలుగోడు), మార్చి 10 :**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెచ్‌పివి వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అప్పయ్య పర్యవేక్షణలో 14 సంవత్సరాల ఆడపిల్లలకు హెచ్‌పివి వ్యాక్సిన్ వేశారు. వ్యాక్సిన్ ఉపయోగాలను



రాయలచెరువు ఆరోగ్య కేంద్రంలో ఆడపిల్లలకు హెచ్‌పివి వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు



ఆడపిల్లలకు హెచ్‌పివి వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు

వివరిస్తూ డాక్టర్ అప్పయ్య వివరించారు. హెచ్‌పివి వ్యాక్సిన్ ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా నివారించేందుకు ఈ వ్యాక్సిన్ ఉపయోగపడుతుందన్నారు. పిల్లల తల్లిదండ్రులు ఆమోదముద్ర తెలిపిన తర్వాత వారికి ఎస్‌పివి వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రతి ఒక్క ఆశ కార్యకర్త ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పక దగ్గర ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పయ్య, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు, పిల్లలు పాల్గొన్నారు.

## కొత్తరాయుడుస్వామి ఆలయం ధ్వజస్తంభం ఊరేగింపు

**యాడికి (తెలుగోడు), మార్చి 10 :**
యాడికి మండల పరిధిలోని చింతలాయిపల్లి గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ కొత్త రాయుడు స్వామి ఆలయంలో ఏర్పాటు చేయనున్న నూతన ధ్వజస్తంభాన్ని భాజాభజంత్రీలతో ఊరేగించి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నుండి శోభాయాత్రగా యాడికి పురవీధుల్లో ఉరేగించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూలు పండ్లు టెంకాయలు సమర్పించారు. బాణాసంచా పేల్చి, కాషాయ జెండాలతో యాడికి పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని గోవిందా గోవిందా అంటూ నినాదాలు చేశారు.



నూతన ధ్వజస్తంభాన్ని ఊరేగిస్తున్న భక్తులు



చింతలయపల్లి కొత్త రాయుడుస్వామి ఆలయం నూతన ధ్వజస్తంభాన్ని ఊరేగిస్తున్న భక్తులు

## శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం హుండీ లెక్కింపు

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), మార్చి 10 ::**
ఒకటవ రోడ్డులోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో మంగళవారం హుండీ లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కె .నాగేంద్రుడు మాట్లాడుతూ హుండీ ద్వారా రూ. 7,20,990 వచ్చిందని తెలిపారు. గతంలో కన్నా హుండీ ఆదాయం కొంతమేర తగ్గిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వన్నూరు స్వామి , కెనరా బ్యాంక్ సిబ్బంది, శివ సేవకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



హుండీ లెక్కిస్తున్న భక్తులు



కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన కలిగిస్తున్న డాక్టర్ అప్పయ్య, డిపిఎమ్ఓ రామచంద్ర

## కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన

డిపిఎమ్ఓ రామచంద్ర..

**యాడికి (తెలుగోడు), మార్చి 10 :**
యాడికి మండల పరిధిలోని రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఆశా డే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిపిఎంఓ రామచంద్ర ఆశాలు, హెల్త్ స్టాఫ్ సిబ్బందికి కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. కుష్టువ్యాధి లక్షణాలు, స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, మందమైన మచ్చలు, కాళ్లు చేతులు తిమ్మిర్లు రావడం, వంకర్లు పోవటం, అరికాళ్లు, పాదాలు స్పర్శ కోల్పోవడం, కనురెప్పల వెంట్రుకల రాలిపోవటం తదితర లక్షణాలు ఉంచే సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చి డాక్టర్‌కు చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పయ్య. డీపీఎంవో రామచంద్ర. సిహెచ్ఓ బిహెచ్ఎన్. సూపర్వైజం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆడపిల్లలకు వ్యాక్సిన్లు వేయిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు

## ఆడపిల్లలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ తప్పనిసరి

**రామకుప్పం (తెలుగోడు), మార్చి 10 :**
సమాజంలో 14 సంవత్సరాలు ఆడపిల్లలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, వైద్యాధికారి పూజిత పేర్కొన్నారు. మంగళవారం విజాలాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో 14 సంవత్సరాల ఆడపిల్లలకు వ్యాక్సిన్లు వేయించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతి ఆడబిడ్డ అనారోగ్యానికి గురికాకుండా గర్భాశయ వ్యాక్సిన్లు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సభ్యుడు శాంతారాం, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి, జిల్లా నేత నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, ఎంపీపీ సులోచన గుర్రప్ప, వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడు, మాజీ సర్పంచులు శ్రీనివాసులు రెడ్డి, రామ్మూర్తి, కడ సభ్యుడు రఘు, ఎస్ఎంసి చైర్మన్ కృష్ణారెడ్డి, కుమార్, ఏం సి డైరెక్టర్ పవన్ కుమార్, షణ్ముగం, వైద్యాధికారి సాయి శ్రీ, హెల్త్ అసిస్టెంట్ బాలు, ప్రమీల ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



హళ్ళికెరలో ఇంటి పన్ను వసూళ్లలో పాల్గొన్న ఎంపీడీవో గంగాధర్.. డిప్యూటీ ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి..

## పన్నులు చెల్లించండి అభివృద్ధిలో భాగస్వాములవ్వండి

ఎంపీడీవో గంగాధర్.. డిప్యూటీ ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి..

**అగళి (తెలుగోడు), మార్చి 10 ::**
పన్నులు చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని ఎంపీడీవో గంగాధర్, డిప్యూటీ ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాలలో ఇంటి పన్నుల వసూళ్ళ కోసం మంగళవారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో బాగంగా అగళి సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఇనగలూరు హళ్ళికెర పంచాయితీలలో పలుచోట్ల ప్రజలతో సమావేశమైన ఎంపీడీవో గంగాధర్, డిప్యూటీ ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు పన్నులు చెల్లిస్తూ సామాజిక పనులు డ్రైనేజీ రోడ్లు వీధిలైట్లు విద్యుత్ సరఫరా తదితర అభివృద్ధి పనులకు తోడ్పాటును అందించాలని కోరారు. ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికి చేర్చేందుకు చర్యలు చేపడుతూనే అభివృద్ధికి పాటుపడుతున్నామని తెలిపారు.ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అగళి సచివాలయం రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంపీడీవో గంగాధర్


రెవెన్యూ అధికారులతో సమీక్షిస్తున్న ఆర్డీవో రామసుబ్బయ్య

## గడువులోగా రెవెన్యూ పనులు పూర్తి చేయాలి

**ధర్మవరం ఆర్డీవో రామసుబ్బయ్య..**

**బత్తలపల్లి (తెలుగోడు), మార్చి 10 :**
రెవెన్యూ సేవల్లో జాప్యం లేకుండా ప్రభుత్వ నిర్దేశించిన గడువుల్లోనే పనులు పూర్తి చేయాలని ధర్మవరం ఆర్డీఓ రామసుబ్బయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన బత్తలపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి కార్యాలయ పనితీరును సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కార స్థితి, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యలకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి పెండింగ్ దరఖాస్తులను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అందే రెవెన్యూ సేవలను మరింత వేగవంతం చేసి శాఖపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా పని చేయాలని తెలిపారు. అలాగే భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా అధికారులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో బత్తలపల్లి తహసీల్దార్ స్వర్ణలత, డిప్యూటీ తహసీల్దార్ షణ్ముక కుమార్ యాదవ్, మండల సర్వేయర్ జోసఫ్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## నేడు బత్తలపల్లి మండల సర్వసభ్య సమావేశం

**ఎంపీడీఓ నరసింహనాయుడు..**

**బత్తలపల్లి (తెలుగోడు), మార్చి 10 :**
బత్తలపల్లి మండల సర్వసభ్య సమావేశంను ఈ నెల 11వ తేదీన బుధవారం ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నరసింహనాయుడు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరం నందు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు అందరూ తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో తప్పకుండా రావాల్సి ఉంటుందన్నారు. అనుమతి లేకుండా ఎవ్వరూ గైర్హాజర్ కావద్దన్నారు.



## వచ్చే రంజాన్ నాటికి మసీదుల్లో మరిన్ని సౌకర్యాలు

**అనంతపురం రూరల్ (తెలుగోడు), మార్చి 10 :**
ముస్లింలకు అభ్యున్నతి కోసం కమిట్మెంట్‌తో పని చేస్తున్న ప్రభుత్వం ఇది అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు అనంతపురం నగరంలో మంగళవారం సాయంత్రం పలుచోట్ల జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా 6వ రోడ్డు లో హాజీరా మసీదులో ముస్లిం మైనార్టీల ఉపవాస విరమణ దీక్షలలో పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆ తర్వాత ఉపవాసాలు ఉన్నవారికి పండ్లు అందజేసి దీక్ష విరమణ చేశారు. అనంతరం 42వ డివిజన్ కు చెందిన టిడిపి నాయకుడు ఓంకార్ రెడ్డి అధ్యర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరయ్యారు. కాలనీలో ఎమ్మెల్యే దగ్గుపాటికి మైనార్టీలతో పాటు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున జనం తరలిరావడంతో సందడి వాతావరణం కనిపించింది.

## లోవోల్టేజ్ సమస్య తీర్చాలని సబ్ స్టేషన్ ఎదుట నిరసన

**పరిష్కరిస్తామని ఎ ఇ నిజాముద్దీన్ హామీ ..**

**రొళ్ల (తెలుగోడు), మార్చి 10 :**
మండలంలోని ఎం.రాయపురం పంచాయతీలో నెలకొన్న లోవోల్టేజ్ సమస్యను తీర్చాలని పంచాయతీ రైతులు బి.జి.హల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించారు. యం.రాయపురం పంచాయతీ రైతులు మంగళవారం బి.జి.హల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. లో వోల్టేజ్ సమస్యతో స్టార్టర్, మోటర్ కాలిపోతుండడంతో రబీ సీజన్ లో బోర్ బావుల కింద సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు నరసింహరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతున్న రైతులకు విద్యుత్ సమస్య వెంటాడుతుందని తెలిపారు.లోవోల్టేజ్ సమస్యకు తోడు సక్రమంగా విద్యుత్ ఇవ్వకపోవడం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. సబ్ స్టేషన్ కు చేరుకొన్న ఎ ఇ నిజాముద్దీన్ స్పందించి విద్యుత్తు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించుకొన్నారు.


నిరసన తెలుపుతున్న రైతులు

# ఏ కష్టం వచ్చినా అన్నగా నేనున్నానని మరవొద్దు

**అంగన్వాడీలకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు హామీ.. మడకశిర క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీలతో సమావేశం.. స్వయంగా భోజనాలు వడ్డించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు..**

**అగళి (తెలుగోడు), మార్చి 10 :**
మడకశిర నియోజకవర్గంలోని అంగన్వాడీలకు ఏ సమస్య వచ్చినా అన్నయ్యగా నేను ఉన్నాననే విషయాన్ని మరచిపోవద్దు అని స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు హామీ ఇచ్చారు. మడకశిరలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం అంగన్వాడీలతో సమావేశాన్ని నిర్వహించారు. అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలపై కూటమి ప్రభుత్వం చాలా సానుకూలంగా ఉందన్నారు. అంగన్వాడీలను గత వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా వేధించిందని, వారి సమస్యలపై నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం


మడకశిర క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన అంగన్వాడీల సమావేశంలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు


మడకశిర క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన అంగన్వాడీల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలు చనిపోతే వారికి దహన సంస్కారాల కోసం రూ.15,000 అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. పదవీ విరమణ చేసిన అనంతరం అంగన్వాడీలకు బెనిఫిట్స్ ఇచ్చేందుకు అవసరమైన మార్గదర్శకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేస్తోందన్నారు. అంగన్వాడీల శ్రమకు తగిన ప్రతిఫలాన్ని ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. అంగన్వాడీల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం దృష్టిపెట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేష్ అంగన్వాడీల సమస్యలను రెండు నెలల్లోపు పరిష్కరించేందుకు శ్రమిస్తున్నారన్నారు.
మీకు నేను అందుబాటులో లేకపోతే....నేను పట్టించుకోవడం లేదు అనుకున్నప్పుడు ధర్నాలు, నిరసనలు చేయండి. కానీ మీకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని మరచిపోవద్దు అన్నారు. మీకు ఏ సమస్య ఉన్నా వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని అంగన్వాడీలకు ఎం.ఎస్.రాజు భరోసా ఇచ్చారు. సమావేశం అనంతరం అంగన్వాడీలకు ఎం.ఎస్.రాజు ఆత్మీయ విందు ఏర్పాటు చేసి స్వయంగా భోజనం వడ్డించారు. వారితో కలిసి కూర్చుని భోజనం చేశారు. తమను ఈ విధంగా పిలిచి, ధైర్యం చెప్పి, భోజనం పెట్టి, తమ సమస్యలన్నీ విన్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుకు అంగన్వాడీలు ధన్యవాదాలు తెలియజేశారు.



అంగన్వాడీల సమావేశంలో సెల్ఫీ తీస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు. అంగన్‌వాడీలకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

**ప్రధానోపాధ్యాయులు కె. భూతన్న ..**

**రొళ్ల (తెలుగోడు), మార్చి 10 :**
మడకశిర మండలం టి.డి.పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు కే భూతన్న ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని శ్రీమతి సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే. భూతన్న మాట్లాడుతూ సమాజ సంకెళ్ళను తెంచుకొని మహిళల హక్కుల కోసం, మానవత విలువల కోసం, వంచనకు గురైన గర్భస్థ వితంతువుల కోసం,


సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు కె. భూతన్న


సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

బహుజనుల విద్యా వికాసం కోసం ముఖ్యంగా మన ఆడపిల్లల చరిత్ర, వర్తమానం, భవిష్యత్ ను అక్షరాలతో జ్ఞాన జ్యోతులను వెలిగించాలని అక్షర విప్లవానికి శ్రీకారం చుట్టి అహర్నిశలు శ్రమించిన గొప్ప విద్యా వేత్త, కరువు, ప్లేగు పూణే నగరాన్ని చిగురుటాకుల వణికించినప్పుడు ధైర్యంగా నిలబడి పేద, బడుగు బలహీన వర్గాలు, పిల్లలు,వృద్ధులకు ఎన్నో సేవలను అందించిన గొప్ప మానవతా వాది.కుల వివక్షత, అంటరానితనం, బాల్య వివాహాలు, ఎండగట్టిన గొప్ప సాంఘిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే కనుక ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సి.పి. రవీంద్ర కె.రఘు నాథ్ రావు, పరమేశ్వర్, ముబీనా, సరితా, చైతన్య విద్యార్థులు పాల్గొన్నారు.

## బత్తలపల్లిలో ప్రత్యేక మొబైల్ ఆధార్ శిబిరాలు

***13 వరకు బయోమెట్రిక్ అప్‌డేట్ క్యాంపులు.. విద్యార్థులు వినియోగించుకోవాలి.. ఎంపీడీవో నరసింహనాయుడు..***

**బత్తలపల్లి (తెలుగోడు), మార్చి 10 :**
మండలంలోని విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ వివరాల నవీకరణ కోసం ప్రత్యేక మొబైల్ ఆధార్ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మండల



ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. నరసింహనాయుడు తెలిపారు.బత్తలపల్లి--1 సచివాలయంలో ఈనెల 13 వరకు మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆధార్ బయోమెట్రిక్ వివరాలను నవీకరించుకోవాలని కోరారు.విద్యార్థులు నిర్ణీత తేదీల్లో సచివాలయానికి వచ్చి ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకోవాలని ఎం. నరసింహనాయుడు సూచించారు.

# విష్ణువర్ధన్ రెడ్డి గృహ నిర్బంధం దారుణం

**బిజెపి నాయకులు. సింగిల్ విండో డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్..**

**అగళి (తెలుగోడు), మార్చి 10 :**
భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డిని కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవంలో ఒక భక్తుడిగా పాల్గొనకుండా గృహంలో నిర్బంధించడం అత్యంత దారుణమని బిజెపి నాయకులు ఎస్.చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కదిరి


రథోత్సవంలో పాల్గొనడానికి నాయకులతో పాటు వెళ్తున్న విష్ణువర్ధన్ రెడ్డి


పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న విష్ణువర్ధన్ రెడ్డి

శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మానసికంగా ఆందోళన చెందుతూ దేవుడి వద్ద రాజకీయాలు చేస్తున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ నేత విష్ణువర్ధన్ రెడ్డి కదిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవంలో పాల్గొనకుండా పోలీసుల ద్వారా ఆంక్షలు విధిస్తూ గృహనిర్బంధం చేయటం దారుణం అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంలో భాగంగా ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వైఖరి దారుణం అన్నారు. దీనికి రానున్న రోజుల్లో కందికుంట వెంకటప్రసాద్ మూల్యం చెల్లించుకోవాల్సివస్తుందని చంద్రశేఖర్ తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎటిఎల్ ఓబులేసు

## మహిళలు స్వయం కృషి, పట్టుదలతో అన్ని రంగాల్లో రాణించాలి

**ఆర్‌డిటి ఎటిఎల్ ఓబులేసు..**

**రొళ్ల (తెలుగోడు), మార్చి 10 :**
మహిళలు స్వయం కృషి, పట్టుదలతో అన్ని రంగాల్లో రాణించాలని ఎ టి ఎల్ ఓబులేసు పేర్కొన్నారు. మంగళవారం రత్నగిరిలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో అయన పాల్గొన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో మహిళలు కుటుంబ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని, అమ్మాయిలను, అబ్బాయిలను ఇద్దరిని సమానంగా ప్రోత్స ఇస్తే విద్యా, వైద్యం ఉపాధి రంగాల్లో రాణిస్తారన్నారు. పిల్లలను సమానంగా చదివిస్తే మహిళలు ఈరోజు ఉద్యోగ, రాజకీయ, వైద్య రంగాలలో చాలా మంది గొప్ప స్థాయి లో రాణిస్తున్నారు. అలాగే ప్రభుత్వం, స్వచంద సంస్థల ఆలోచన కూడా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆదాయం పెంచుకొనే కార్యక్రమాల ద్వారా జీవనోపాధి కల్పించాలని, విడతల వారిగా అభివృద్ధి కి, శ్రీ కారం చుట్టే ప్రణాళిక చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మహిళ సంఘాల్లో మహిళలకు పాడి పశు వుల పెంపకం అందించాలని రత్నగిరి లో ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మహిళకు ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో సి ఓ హనుమంతరాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు


అటలపోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న ఎటిఎల్ ఓబులేసు

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

***కేజీబీవీ ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం..***

**బత్తలపల్లి (తెలుగోడు), మార్చి 10 :**
మండలంలోని సంజీవపురం వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం తెలిపారు. ఆరవ తరగతిలో 40 సీట్లు, జూనియర్ ఇంటర్ (ఎంపీసీ గ్రూప్)లో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం ఐదవ తరగతి పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అనాథ పిల్లలు, వికలాంగుల విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినులు జూనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో ఇంగ్లీష్ మీడియంలో అభ్యసించేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 13వ తేదీన ఎంపిక జాబితాను ప్రకటించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.1,20,000 లోపు, పట్టణ ప్రాంతాల విద్యార్థుల కుటుంబ ఆదాయం రూ.1,44,000 లోపు ఉండాలని చెప్పారు.ఎంపికైన విద్యార్థినులకు కేజీబీవీలో ఉచిత విద్యతో పాటు పుస్తకాలు, భోజనం, వసతి తదితర సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం సూచించారు.



## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

***కుక్కను తప్పించే ప్రయత్నం.. డివైడర్‌కు ఢీకొన్న బైక్.. దంపతులకు తీవ్రగాయాలు.. భర్త పరిస్థితి విషమం..***

**బత్తలపల్లి (తెలుగోడు), మార్చి 10 :**
అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై మండల పరిధిలోని గుమ్మల్లకుంట బస్ స్టాప్ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో భర్త పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. బత్తలపల్లి బళ్లారి దుర్గమ్మ గుడి వెనుక భాగంలో నివాసముంటున్న సాకే నరసింహులు కుమారుడు సాకే నరేష్ తన భార్య సాకే గాయత్రితో కలిసి మంగళవారం కదిరి పట్టణంలో జరిగిన ఖాద్రినరసింహస్వామి తేరు చూసేందుకు ద్విచక్రవాహనంలో వెళ్లారు. తేరు చూసుకొని తిరుగు ప్రయాణంలో బత్తలపల్లి మండలం గుమ్మల్లకుంట బస్ స్టాప్ సమీపానికి చేరుకున్న సమయంలో రోడ్డుపైకి అకస్మాత్తుగా కుక్క రావడంతో దానిని తప్పించే ప్రయత్నంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది.ఈ ప్రమాదంలో భార్యభర్తలు ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. అక్కడున్న స్థానికుల సహకారంతో వారిని 108 అంబులెన్స్ ద్వారా అనంతపురంలోని ఆర్టీటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.గాయత్రి పరిస్థితి నిలకడగా ఉండగా, నరేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. నరేష్ కియా ఫ్యాక్టరీలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న బత్తలపల్లి పోలీసులు ఆసుపత్రికి చేరుకుని ప్రమాద వివరాలను ఆరా తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాకే నరేష్



మాజీ సర్పంచ్ రామన్న తరపున స్వామిదాసుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

# స్వామిదాసును పరామర్శించిన టీడీపీ నేతలు

*రూ.5 వేల ఆర్థిక సహాయం*

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 10 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామానికి చెందిన స్వామిదాసు అనారోగ్యంతో ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు మంగళవారం ఆయనను పరామర్శించారు. మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి, సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు గ్రామ టీడీపీ అధ్యక్షుడు వెంకన్న ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు స్వామిదాసు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్వామిదాసు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ సర్పంచ్ రామన్న తరపున స్వామిదాసుకు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమేష్, భీమన్న, చిన్న భీమేష్, కాసిం, దేవదానం, బజారి, పెద్ద వీరప్ప, శాంతప్ప, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బజారప్ప, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సామేలు తదితరులు పాల్గొన్నారు.



మట్టి ఖర్చుల కోసం రూ. 30 వేలు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

# మృతుని కుటుంబానికి రూ. 30 వేలు ఆర్థిక సహాయం

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 10 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని గవిగట్టు గ్రామానికి చెందిన హరిజన ఉశేని అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు గవిగట్టు మునిస్వామి, ఈరన్న మంగళవారం హరిజన ఉసేని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం మట్టి ఖర్చుల కోసం రూ. 30 వేలు గ్రామ టీడీపీ నాయకులు మునిస్వామి, గ్రామ వీఆర్వో నరసింహులు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసినందుకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కూటమి నేతలు

# రూ. 36 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం

**రామకుప్పం (తెలుగోడు), మార్చి 10 :**
మండలంలోని కవ్వంపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 36 లక్షలు నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం కూటమి నేతలు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రామకుప్పం మండలంలో వివిధ అభివృద్ధి పనుల్లో ముందుకు తీసుకెళ్తుందన్నారు. అదేవిధంగా మండలంలోని కుటుంబ సాధికార సభ్యులు ప్రజా సమస్యలను నమోదు చేసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆనంద రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, నేతలు రామ్మూర్తి, గంట్లప్ప గౌడు,గుర్రప్ప, వెంకట్రామ గౌడు, కృష్ణ నాయక్, మహమ్మద్ రఫీ, రవి రెడ్డి, జయశంకర్, విశ్వనాథ్, శ్రీనివాసులు గౌడు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

**రామకుప్పం (తెలుగోడు), మార్చి 10 :**
మండల కేంద్రంలో దివంగత నేత టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కూటమి నేతలతో కలిసి భూమి పూజ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి భూమి పూజకు శాస్త్రవేత్తంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ కంచల శ్రీకాంత్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సేవలు అభినందనీయమని, గతంలో ఆయన చేసిన పథకాలు అభివృద్ధి గుర్తు చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటిదని రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. యువతను ప్రోత్సహించి అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు. ఈ అవకాశాలు అన్నిటిని ప్రజలు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు శాంతారాం, రాష్ట్ర నేతల మునస్వామి, నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష,మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, నేతలు రామ్మూర్తి, చిన్నకృష్ణ, చలపతి, గంట్లప్ప గౌడు, గుర్రప్ప, కృష్ణా నాయక్, వెంకట్రామ గౌడు, మహమ్మద్ రఫీ, రవి రెడ్డి, జయశంకర్, రఘు, సలాం సాబ్, చంద్రశేఖర్ రెడ్డి, అవినాష్, బాలరాజు, సుబ్రి, ఆదిల్, మంజునాథ్, సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



ఎన్టీఆర్ విగ్రహానికి భూమి పూజ చేస్తున్న టిడిపి నేతలు

# కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలకు మహర్దశ

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 10 :**
కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలకు మహర్దశ వచ్చిందని టీడీపీ బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, బూత్ యూనిట్ ఇన్ చార్జ్ తలారి అంజీ అన్నారు. మంగళవారం పెద్దకడబూరు గ్రామంలోని బీసీ కాలనీ లక్ష్మిపేటలో ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్డు నిర్మాణ పనులను



మాట్లాడుతున్న టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు




సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన టీడీపీ నాయకులు

వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ముందు ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఆర్మీ ఈరన్న, మహేష్, యువరాజు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం విభాగం నూతన కమిటీ ఎన్నిక

## రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా-ప్రెస్ రిలేషన్ గా సీనియర్ పాత్రికేయులు గడ్డం ఈరన్న ..

**కోసిగి (తెలుగోడు), మార్చి 10 :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం విభాగం నూతన కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ప్రెస్ రిలేషన్ కోసిగి మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గడ్డం ఈరన్న నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన పత్రిక ప్రకటన ద్వారా వెల్లడించారు. అఖిలభారత పద్మశాలి సంఘం అనుబంధంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం విభాగం నూతన కమిటీ నందు రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా-ప్రెస్ రిలేషన్ గా నియమించినందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కమిటీ సభ్యులను ఆశీర్వదించడానికి విచ్చేసిన అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామితో పాటు అనేక రాష్ట్రాల నుంచి విచ్చేసిన పద్మశాలి కుల పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి పద్మశాలి సామాజిక వర్గం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ సంఘ నిర్మాణం కోసం కృషి చేస్తూ రాగదేవ్వవులకు అతీతంగా అందరికీ సహకరిస్తూ, సంఘ నియమ నిబంధనలు పాటిస్తూ,సంఘ పెద్దలకు,సూచనలు,సలహాలు స్వీకరిస్తూ సంఘం అభివృద్ధికి పాటు పడతానని,పదవి పట్ల బాధ్యతగా పనిచేస్తానని గడ్డం ఈరన్న తెలియజేశారు. సంఘానికి ఎన్నికయిన గడ్డం ఈరన్నకు కోసిగి పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎంగలి ఆంజనేయ, జార బండి నరసింహులు,గడ్డం శ్రీనివాసులు,గడ్డం శ్రీరాములు, క్యాథరి వెంకటేష్,మాణిక్య రాజు,జి.ఎన్ ఈరన్న,పద్మశాలి సంఘం యూత్ అధ్యక్షులు వగ్గాని చంద్ర,హోటల్ రామాంజనేయులు,తాయన్న, జార్ బండి శ్రీనివాసులు, మెడికల్ బాబు,నీలి రామాంజనేయులు, రాఘవేంద్ర, రాజేష్,సురేష్,మంత్రాలయం పాత్రికేయుల బృందం,కోసిగి పాత్రికేయల మిత్రులు,పద్మశాలి గణేష్ యూత్ మిత్ర బృందం, శ్రేయోభిలాషులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.



పద్మశాలి సంక్షేమ సంఘం నాయకులతో గడ్డం ఈరన్న

# కోసిగిలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన

**కోసిగి (తెలుగోడు), మార్చి 10 :**
కోసిగి మండలంలో మంగళవారం రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల సహకారంతో కోసిగి మండలంలో సంచార వాహనం ద్వారా సుఖ వ్యాధులకు సంబంధించి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడంపై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో కూడా 20 ఏళ్ల పైబడిన వారు కచ్చితంగా పరీక్షలు చేసుకొనీ వారి స్థితిని తెలుసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాధులను త్వరగా గుర్తించడం ద్వారా చికిత్స అందిస్తారన్నారు. తద్వారా జీవిత కాలన్నీ పొడిగించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు కూడా సుఖ వ్యాధుల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో , లాబ్ టెక్నీషియన్ సత్య రాజు, కౌన్సెలర్ అనితా రెహమాన్, మరియు ~~~=ణ~~ సిబ్బంది పాల్గొన్నారు.



ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది



రికార్డు నమోదు చేస్తున్న దృశ్యం

# ఎన్ఏబిహెచ్ సర్టిఫికేట్ 3 సార్లు రావడం సిబ్బంది నిబద్ధతకు నిదర్శనం

## డాక్టర్ స్వరూప్..

**ప్రొద్దుటూరు (తెలుగోడు), మార్చి 10 :**
ఎన్ఏబిహెచ్ సర్టిఫికేట్ 3 సార్లు రావడం తమ సిబ్బంది నిబద్ధత కు నిదర్శనమని డాక్టర్ స్వరూప్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక జమ్మలమడుగు రోడ్డులోని స్వరూప్ ఐ హాస్పిటల్ ప్రాంగణంలో నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ అఫ్లియేషన్ హాస్పిటల్‌కు 3వ సారి దక్కడం పట్ల డాక్టర్ స్వరూప్‌కు సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ముందుగా పాల్గొన్న డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఏబిహెచ్ సర్టిఫికేట్ 3 సార్లు డాక్టర్ స్వరూప్ హాస్పిటల్ కు దక్కడం ఆనందకరమన్నారు. నాణ్యమైన వైద్య సేవలు స్వరూప్ హాస్పిటల్ లో అందుబాటులో వున్నాయన్నారు. 25 సంవత్సరాల క్రితమే ఫ్యాకో సర్జన్ సేవలు ప్రొద్దుటూరు కు అందుబాటులోకి తేవడం ఆనందకరమన్నారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి ప్రపంచంలోని ప్రముఖ నేత్ర వైద్యులలో ఒకరు డాక్టర్ స్వరూప్ కుమార్ రెడ్డి అని, ఎన్ఏబిహెచ్ అఫ్లియేషన్ 3 సార్లు రావడం ఆనందకరమన్నారు. అధునాతన పరికరాలతో నేత్ర వైద్యం అందించడం అభినందనీయమన్నారు. 3 తరాలుగా దాదాపు 5 మంది నేత్ర వైద్యులు ప్రొద్దుటూరు లో ఒకే కుటుంబం నుండి సేవ చేయడం ఆనందకరమన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి వారిని గుర్తించాలని, భవిష్యత్తు నేత్ర వైద్యులను తయారు చేయడంలో ఇటువంటి వారిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వరూప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమకు 3 వ సారి ఈ అఫ్లియేషన్ రావడం ఆనందకరమన్నారు. ఈ అఫ్లియేషన్ కోసం సిబ్బంది సహకారం మరువలేనిదని, రోగి భద్రతకు ప్రాధాన్యత, ప్రభుత్వ నిబంధనలు పాటించడం, రికార్డు ల మెయింటెనెన్స్, రోగులకు సమాచారమిచ్చే విధానం, సిబ్బంది తో వ్యవహరించే తీరు పలు అంశాలు పరిశీలించి అందిస్తారని వివరించారు. అనంతరం ఒంటేరు, డాక్టర్ వరుణ్, డాక్టర్ స్వరూప్ బంధుమిత్రులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.వి. ధీరజ్ రెడ్డి, రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ రవి శంకర్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు అంకాల్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ స్వరూప్‌ను సన్మానిస్తున్న ఒంటేరు, డాక్టర్ వరుణ్. అంకాల్ కొండయ్య

# ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

**అగళి (తెలుగోడు), మార్చి 10 :**
అగళి వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో వెలుగు యం.స్,వివో లీడర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగరాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులైన ఘన,ద్రవ జీవామృతం, బీజామృతం, బీజరక్ష, మల్చింగ్, నీటి సంరక్షణ, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, వావిలాకు, దశపరిణి, ఉమ్మెత్త కషాయం అంటే వివిధ రకాల కషాయాలు, ఏటీఎం,ఏ గ్రేడ్,ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్,అర్ధ చంద్రాకారము,ఇతర ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా వాటిని ఎలా తయారు చేయాలో చేసి చూపించి వాటి ఉపయోగాలు చాలా వివరంగా తెలియజేశారు. అలాగే ఇక్కడికి వచ్చిన నాయకులు,సిబ్బంది,అభ్యులు అందరూ కూడా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి మిగతా వెలుగు గ్రూపు సభ్యులకి,రైతులకి కూడా తెలియజేసి వీలైనంతవరకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులని పాటిస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని వివిధ రకాల పంటల్లో పాటించవలసినదిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్, ఏపియం సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



పాల్గొన్న మహిళా సంఘాల సభ్యులు వెలుగు సిబ్బంది రైతు సేవ కేంద్రం సిబ్బంది



ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇస్తున్న వ్యవసాయ అధికారి నాగరాజు



# కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

*ప్రిన్సిపాల్ రుక్సానా పర్వీన్ ..*

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 10 :**
పెద్దకడబూరు గ్రామంలోని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయంలో 2026 – 27 విద్యా సంవత్సరానికిగాను 6, 11 తరగతులలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయం ప్రిన్సిపల్ రుక్సానా పర్వీన్ కోరారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయంలో 6వ తరగతిలో 40 సీట్లు, 11వ తరగతిలో ఎంపీసీ నందు 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అలాగే 12వ తరగతులో 3 సీట్లు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. ఈ 12 నుంచి ఏప్రిల్ 1 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేజీబీవీలోని సీట్లను రోస్టర్ ఆధారంగా భర్తీ చేస్తారని వెల్లడించారు. బడి మధ్యలో మానేసిన బాలకార్మికులు, అనాథలు, దారిద్యరేఖ దిగువున ఉన్న బాలికలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.



# రేపు పెద్దకడబూరు మండల సర్వసభ్య సమావేశం

*ఎంపీడీవో ప్రభావతి దేవి..*

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 10 :**
పెద్దకడబూరు మండల సర్వసభ్య సమావేశం రేపు గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ శ్రీవిద్య అధ్యక్షతన స్తానిక మండల పరిషత్ కార్యాలయం నందు జరుగనున్నట్లు ఎంపీడీవో ప్రభావతి దేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలంలోని జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, సొసైటీ అధ్యక్షులు హాజరుకావాలని కోరారు. అలాగే మండలంలోని ఆయా శాఖల అధికారులు తమ తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలని సూచించారు. మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, గైర్హాజరు అయ్యే అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

**నేడు శిక్షణ కార్యక్రమం**
జీపీడీపీ /బీపీడీపీ /డీపీడీపీ ట్రైనింగ్ 2026 – 2027 ఆర్థిక సంవత్సరానికి స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 9:30 నుండి సాయంత్రం 5 :30 గంటల వరకు ఉంటుందని ఎంపీడీవో ప్రభావతి దేవి తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, వీఏవోలు మొత్తం 175 మంది తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ఆధార్ లింక్ మొబైల్ నెంబర్ మరియు ఆధార్ నంబర్స్‌తో హాజరు కావాలన్నారు.

# ప్రభాస్ స్పిరిట్ కోసం అభిమానుల ఎదురుచూపు



రాజాసాబ్ డిజాస్టర్‌తో ఇప్పుడు ప్రభాస్ అభిమానులు ఆయన తదుపరి సినిమా స్పిరిట్ కోసం తెగ ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్‌లలో ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా స్పిరిట్ అభిమానుల అంచనాలకు తగ్గట్లుగా రూపొందించడంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రయత్నిస్తున్నారు. ఈ చిత్రం ఒక పవర్‌ఫుల్ కాప్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి తృప్తి దిమ్రి నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ప్రస్తుత షెడ్యూల్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ జరుగుతుండగా, అది పూర్తయ్యిన వెంటనే ఒక గ్రాండ్ సాంగ్‌ను షూట్ చేయాలని చిత్రబృందం ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ పాట సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా ఈ సాంగ్‌లో ప్రభాస్ మాస్ స్టెప్స్‌తో పాటు తృప్తి దిమ్రి గ్లామర్ కూడా హైలైట్‌గా ఉండనుందని చెబుతున్నారు. భారీ సెట్స్, గ్రాండ్ విజువల్స్‌తో ఈ పాటను తెరకెక్కించేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇక 'స్పిరిట్' సినిమా మొత్తంగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఇందులో ప్రభాస్ ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా ప్రభాస్ లుక్ పూర్తిగా వైల్డ్ అండ్ మాస్ అవతార్‌లో ఉండటంతో అభిమానుల్లో ఈ సినిమాపై హైప్ మరింత పెరిగింది. కథలోని ఎమోషన్, యాక్షన్‌కు తగ్గట్టుగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రత్యేకంగా ఉండబోతుందని సమాచారం. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను టి-సిరీస్‌తో పాటు భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సాంకేతికంగా

కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కథ విషయానికి వస్తే, 'స్పిరిట్' మెయిన్ కాన్సెప్ట్ పూర్తిగా కొత్తగా ఉండబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తన స్టైల్‌కు తగ్గట్టుగా రియలిస్టిక్ యాక్షన్‌తో పాటు గట్టి ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఈ సినిమాలో చూపించనున్నారని టాక్ వినిపిస్తోంది.

# రామ్‌చరణ్ కోసం రెండు వర్షన్లలో కథ దర్శకుడు సుకుమార్ స్పష్టీకరణ




రామ్‌చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఆర్సీ 17'గా ఇది ప్రచారంలో ఉంది. ఇటీవల ఈ సినిమా గురించి సుకుమార్ అసిస్టెంట్, దర్శకుడు హుస్సేన్ షా కిరణ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ చేసిన కామెంట్స్ అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. తాజాగా ఆయన తన కామెంట్స్‌పై క్లారిటీ ఇచ్చారు. రామ్ చరణ్ సినిమా కోసం రెండు కథలు రాస్తున్నట్లు హుస్సేన్ షా చెప్పారు. దీంతో కథ ఇంకా ÷నైల్ కాలేదని, సినిమా సెట్స్ పైకి వెళ్లడానికి చాలా సమయం పడుతుందేమోనని మెగా అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా ఆ కామెంట్స్‌పై ఆయన క్లారిటీ ఇచ్చారు. రెండు కథలు కాదని.. ఒకే కథ రెండు వెర్షన్‌లు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. వాటిలో అత్యుత్తమమైన దాన్ని ఎంపిక చేసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ఆర్సీ17 చిత్రానికి సంబంధించిన కథ ఇప్పటికే పూర్తిగా లాక్ అయిందని, సినిమా ఆలస్యం అవుతుందన్న వార్తల్లో వాస్తవం లేదని అన్నారు. 'రంగస్థలం' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సుకుమార్ - రామ్‌చరణ్ కాంబినేషన్‌లో రానుండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చరణ్ 'పెద్ది'తో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుంది.

# దివ్యాంగురాలికి పుష్ప అండ జీవితాంతం నెలకు రూ. 7,500 సాయం



కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో గత నెల 28న జరిగిన బాణసంచా తయారీ కేంద్రం అగ్నిప్రమాదం అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘోర ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయి అనాథగా మిగిలిన మానసిక దివ్యాంగురాలు కడింపల్లి దుర్గ దీనస్థితి సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ హృదయ విదారక గాథపై స్పందించిన టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, ఆమెకు అండగా ఉంటానని మాట ఇచ్చారు. దుర్గ పోషణ కోసం తన వంతు సహాయంగా జీవితాంతం ప్రతి నెలా రూ. 7,500 ఆమె బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు అల్లు అర్జున్ ప్రకటించారు. బన్నీ వాసు పర్యవేక్షణలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు నేరుగా దుర్గ నివాసానికి వెళ్లి, ఆమె కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, భవిష్యత్తులోనూ ఆమెకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న ఒక దివ్యాంగురాలికి అండగా నిలిచి అల్లు అర్జున్ తన గొప్ప మనసును చాటుకోవడంతో అభిమానులు మరియు స్థానికులు ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# సుస్మిత బర్త్‌డే...చిరు ఎమోషనల్ పోస్ట్



మెగాస్టార్ చిరంజీవి కేవలం వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ ఒక గొప్ప తండ్రిగా తన బాధ్యతలను, ప్రేమని ఎప్పుడూ చాటుకుంటూనే ఉంటారు. తాజాగా తన పెద్ద కుమార్తె, నిర్మాత సుస్మిత కొణిదెల పుట్టినరోజును పురస్కరించుకుని చిరు ఎమోషనల్ నోట్‌ని అభిమానులతో పంచుకున్నాడు.

నా వేలు పట్టుకుని నడకలు నేర్చుకున్న ఆ చిన్నారి నుంచి.. ఈరోజు ఎంతో బాధ్యతాయుతమైన,

హుందాతనమున్న స్త్రీగా ఎదిగిన నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంది. ఒకప్పుడు తన సినిమాలను చూస్తూ మురిసిపోయిన నా కూతురు, ఈరోజు నా సినిమాకే నిర్మాతగా మారి, తనకు ఒక మెమరబుల్ బ్లాక్‌బస్టర్‌ను అందించడం ఒక తండ్రిగా తనకు దక్కిన అత్యంత ప్రత్యేకమైన గౌరవమని చిరు కొనియాడారు. నా ప్రియమైన హనీ పాపా.. నువ్వు చేసే ప్రతి పనిలోనూ విజయం సాధించాలని, ఎప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. నీ కీర్తి ఇలాగే వెలుగులీనాలి అంటూ మెగాస్టార్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. ఈ పోస్ట్‌కి చిరంజీవి తన కూతురిని చిన్నప్పుడు ఎత్తుకున్న ఫోటోతో పాటు, ప్రస్తుత ఫోటోను కూడా జత చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.


# గోపీచంద్ మూవీలో రీతూవర్మ




హీరో గోపీచంద్ మరో ప్రతిష్టాత్మక చిత్రంతో అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. సంకల్ప్‌రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. గోపీచంద్ 33వ చిత్రంగా ఇది ప్రచారంలో ఉంది. భారీ బ్జడెట్‌తో రానున్న ఈ సినిమాలో రీతు వర్మను హీరోయిన్‌గా ఎంపిక చేశారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఆమె పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో రీతూ 'సత్యవతి' అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు.

పోస్టర్‌లో ఆమె లుక్ పవర్‌ఫుల్‌గా, పాత్రకు తగ్గట్టుగా వైవిధ్యంగా కనిపిస్తోంది. 7వ శతాబ్దానికి చెందిన, చరిత్రలో పెద్దగా వెలుగులోకి రాని ఓ యదార్థ సంఘటన నేపథ్యంలో ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతుండటం విశేషం. మరింత సమాచారం, ఇతర నటీనటుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# నెట్టింట రామాయణం ఫోటోలు అవి నకిలీవంటూ చిత్రబృందం కామెంట్




భారీ బడ్జెట్‌తో బాలీవుడ్ నుంచి రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం'కు సంబంధించి సోషల్ మీడియాలో ఒక ఫొటో తెగ వైరలవుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ సెట్స్ నుంచి రాముడిగా నటిస్తున్న రణబీర్‌తో పాటు సీతగా నటిస్తున్న సాయి పల్లవిల ఫొటోలు లీక్ అయ్యాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అయితే ఈ ప్రచారంపై చిత్రబృందం స్పందిస్తూ.. ఆ ఫొటోలు నకిలివని.. అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో సృష్టించిన ఫేస్-స్వాప్ చిత్రాలని చిత్రబృందం తెలిపింది. 2015లో ప్రసారమైన 'సియా కే రామ్' సీరియల్‌లోని స్టిల్స్‌ను తీసుకుని, అందులోని నటీనటుల ముఖాలకు బదులుగా రణబీర్, సాయి పల్లవి ముఖాలను ఆకతాయిలు ఎడిట్ చేసినట్లు చిత్రబృందం తెలిపింది.నితీష్ తివారీ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంలో రణబీర్ కపూర్, సాయి పల్లవితో పాటు రావణుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఈ భారీ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో మొదటి భాగం 2026 దీపావళికి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉండగా అధికారిక పోస్టర్లు త్వరలోనే విడుదల కానున్నాయి.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.